తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
26 జూలై 2026
పేజీలు : 8
Follow :

## ఊరూరా విస్తృత స్థాయిలో

# జలసిరి కార్యక్రమాలను చేపట్టాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 25 జనంసాక్షి :**
ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) సూచించారు. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లు, డీ.ఆర్.డీ.ఓలు, జెడ్పీ సీ.ఈ.ఓలు, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో, ఎం.పీ.డీ.ఓలతో మంత్రి సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెర్ప్ సీ.ఈ.ఓ దివ్యదేవరాజన్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో వీబీజీ రామ్-జీ (ఎఃఉ-ఖీంఓ-ఉ) పథకం కింద గ్రామాల్లో ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు విరివిగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని అన్నారు. గ్రామ సభలను నిర్వహిస్తూ ఈ పనుల ఆవశ్యకత గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్దంగా కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం వీబీజీ రామ్-జీ పథకం కింద ఇంకుడుగుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో విరివిగా జలసిరి కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. ఈ పనుల పరిశీలన కోసం మండల స్థాయిలో గ్రామీణ నీటి సరఫరా ఏ.ఈ, పంచాయతీరాజ్ ఏ.ఈ, ఎం.పీ.డీ.ఓ, ఎం.పీ.ఓ, ఏ.పీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసి, వారి అధ్వర్యంలో పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రతీచోట పండగ వాతావరణంలో జలసిరి కార్యక్రమాలు అమలు జరగాలని, ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. కూలీలకు చేతినిండా పని కల్పిస్తూ, పనిదినాల లక్ష్యాన్ని సాధించడంతో పాటు నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలని హితవు పలికారు. వీబీజీ రామ్-జీ పథకం కింద 318 రకాల పనులను చేపట్టవచ్చుని, అయితే ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాల పెంపునకు దోహదపడే జలసిరి కార్యక్రమాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటించాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామ సభలలో చర్చించుకుని చేపట్టే ప్రతి పని ప్రజలకు ఉపయోగకరంగా నిలువాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.భుజంగ రావు, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం

### టీ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 25: జనం సాక్షి :**
రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాలన్నీ చేసిన పోరాటం ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అని ఎమ్మెల్సీ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా యుద్ధానికి ఎవరైనా తలోగ్గాల్సిందేనని, ప్రజాస్వామ్యంలో నియంత పోకడలకు తావులేదని ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా స్పష్టం చేసిందని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి లోకం నైతిక విజయం. ఈ విజయానికి ప్రధాన కారణం రాహుల్ గాంధీ పోరాటం అని గుర్తు చేశారు.విద్యార్థులపై లాఠీ చార్జ్ యావత్ ప్రపంచం గమనించిందని,ఇలాంటి లీకేజీ ఘటనలు జరగకుండా సమగ్రంగా చట్టం తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.రాహుల్ గాంధీ పార్లమెంట్లో కోరిన విధంగా ఖర్గే సూచించిన విధంగా సమగ్ర చర్చ జరగాలని,ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని,విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

## కాటు వేసిన పాముతో ఆసుపత్రికి..

### సకాలంలో స్పందించిన 108 సిబ్బంది



**పెద్ద కొడప్గల్ జూలై 25 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన చంద్రారెడ్డి (సుమారు 65 సంవత్సరాలు) ప్రతి రోజు మాదిరిగానే శనివారం ఆవును మేతకు తీసుకెళ్లగా పాము కాటు వేసింది. కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ ఉమాకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది చంద్రారెడ్డికి వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం అదే 108 అంబులెన్స్ లో బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ఆసుపత్రికి చేర్చిన 108 అంబులెన్స్ పైలెట్ సాయిలును వైద్యుడు ఉమాకాంత్ అభినందించారు. కాటు వేసిన పామును సైతం ఆసుపత్రికి తీసుకురావడంతో సిబ్బంది భయాందోళనకు గురయ్యారు.



# వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి




- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు
- త్వరలో నూతన కోర్టు భవనం నిర్మాణం
- ఓదెల మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ భవనం ప్రారంభం
- పెద్దపల్లి జిల్లాలో ఇప్పటికే 23 గ్రామాల్లో భూ పునఃసర్వే ప్రారంభం
- రైతులు పూర్తి సహకారం అందించాలి

**పెద్దపల్లి/ఓదెల,జూలై 25(జనంసాక్షి) :**
సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను నివారించుకోవాలని ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణరావు రైతులకు పిలుపునిచ్చారు.శనివారం ఓదెల మండల కేంద్రంలో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ లిలికోయ శ్రీహర్షలిలితో కలిసి లిప్రభుత్వ విప్ ప్రభుత్వ విప్ శాసనసభ్యులువిజయ రమణ రావులి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు విజయరమణరావు మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యాశాఖ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఇటీవలే గవర్నర్,ముఖ్యమంత్రి తో అవార్డు పొందినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షనులి అభినందించారు.కొద్ది నెలల క్రితం శ్రీరాంపూర్‌లో నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించామని, నేడు ఓదెల తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.గత రెండున్నర సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ఓదెలలో కోర్టు మంజూరైందని, త్వరలోనే నూతన కోర్టు భవన నిర్మాణాన్ని కూడా చేపడతామని చెప్పారు.జిల్లాలో డబుల్ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, పొత్కపల్లి నుంచి కాల్వశ్రీరాంపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయిందని తెలిపారు.గత ఏడాది శ్రీరాంపూర్, ఓదెల మండలాల టెయిల్ ఎండ్ ప్రాంతాలకు కూడా సాగునీరు అందించగలిగామని చెప్పారు.గత సీజన్‌లో అధిక వర్షాలు కురిసిన సమయంలో రానున్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ముందుగానే అంచనా వేసి చెరువులను నింపాలని అధికారులకు సూచించామని, ఆ సమయంలో తీసుకున్న చర్యల వల్లే ప్రస్తుతం ఈ మండలాల్లో కొంత మేర నీరు అందుబాటులో ఉందన్నారు.ప్రపంచవ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన పంటలనే సాగు చేయాలని, వారి సూచనలు రైతులు పాటించకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేస్తే రానున్న రోజుల్లో నీటి కొరత కారణంగా పంటలను కాపాడుకోవడం రైతులకు చాలా కష్టమవుతుందని హెచ్చరించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం దశలవారీగా భూ పునఃసర్వే చేపట్టిందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లో నిర్వహించిన పునఃసర్వే ద్వారా వచ్చిన అనుభవాల ఆధారంగా ప్రస్తుతం ప్రతి జిల్లాలో మొదటి దశలో 70 గ్రామాల్లో భూ పునఃసర్వే చేపడుతున్నట్లు తెలిపారు ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని, జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ కూడా ఏర్పాటు కానున్న నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని, భూమిని ఖాళీగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు.తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముందు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింకుంట విజయరామరమణ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష జలసిరి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు, తహశీల్దార్ వనజ, ఎం.పీ.డీ.వో అనిల్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో దళితులకు 15శాతం రిజర్వేషన్ కల్పించాలి..

## - కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం ఇచ్చిన విశ్వాస్..

గోదావరిఖని, జనంసాక్షి:
తెలంగాణలో రాబోయే అన్ని ఎన్నికల్లో దళిత అభ్యర్థులకు 15శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రాన్ని బీజేపీ ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాస్ అందించారు.తెలంగాణలో రాబోయే అన్ని ఎన్నికల్లో దళిత అభ్యర్థులకు 15శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుతానికి సిఫార్సుచేయాలని వినతిపత్రంలో కోరారు.భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తరపున తెలంగాణ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతికిరణ్ సూచన మేరకు ఈ వినతి పత్రాన్ని అందిస్తున్నామని విశ్వాస్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 2009లో ఎస్సీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు వర్తింపజేసిందని,2026లో కూడా ఎస్సీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు వర్తింపజేయాలని నిర్ణయించిందని,తద్వారా ఎస్సీ సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న పాలసీ ప్రకారం ఎస్సీలకు 15శాతం రిజర్వేషన్లు రాజకీయరంగంలో వర్తింపజేయాలని, తెలంగాణ రాష్ట్రమంతా ఇదే పాలసీ అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.భారత రాజ్యాంగం సామాజిక న్యాయం, సమానత్వ, బలహీన వర్గాల సాధికారతను లక్ష్యంగా చేసుకొని రూపొందించబడిందన్నారు. రాష్ట్రంలో దళిత జనాభాకు అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం లభించాలంటే 15% రిజర్వేషన్లు సముచితంగా అమలు చేయడం అత్యంత అవసరమని విశ్వాస్



పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ శివరాం, జిల్లా నాయకులు జనగామ సాగర్, జనగామ మండల్ ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల శివ, తొమ్మిదో డివిజన్ నాయకులు మాట్ల మహేష్, 142 బివిఎస్ టు నవీన్, బిఎంఎస్ నాయకులు పులిపాక వెంకటస్వామి, 9వ డివిజన్ యువ మోర్చా నాయకులు కల్లపల్లి దీక్షిత్ తదితరులున్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలి

## - రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి..

గోదావరిఖని, జనంసాక్షి:
నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు.వార్డు సందర్శనలో భాగంగా శనివారం తెల్లవారుఝామున పదవ డివిజన్ రామ్‌నగర్‌లో పర్యటించారు.ఈ సందర్భంగా 2ఎ ఇంక్ లైన్ మోరీ వద్ద కాలువ పూడిక తొలగింపు పనులతో పాటు ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించే పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వీధులలో రహదారి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించారు. రామాలయం వెనుక రోడ్డు మధ్యలో మురుగు నీరు నిలిచిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ శుభ్రం చేయించారు. మురుగు నీరు ఎక్కడా నిలిచిపోకుండా సాఫీగా ప్రవహించేలా కాలువలన్నిటినీ శుభ్రం చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి నగర పాలక సంస్థ చేస్తున్న ప్రయత్నంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. చెత్తను బహిరంగ ప్రదేశాలలో పడవేసి జరిమానాల బారిన పడవద్దని సూచించారు.నెలకు కేవలం రూ.50 చెల్లిస్తే ఇంటి ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటో కు చెత్త ఇవ్వాలని



అన్నారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ఈ వర్షా కాలంలో అంటువ్యాధుల వ్యాప్తి పట్ల ప్రజలు ప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇంటి ఆవరణతో పాటు ఇంటి బయట కూడా నీరు నిలువ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్ని డివిజన్ లలో ప్రత్యేక శ్రద్ధతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఆ తరువాత మధ్యాహ్నం సమయంలో 2,32,33,34,49వ డివిజన్‌లలో మేయర్ పలు వీధులను సందర్శించారు.రోడ్లు, కాలువలపై ఆక్రమణలు,అక్రమ కట్టడాలు తొలగించవల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమున్న చోట వెంటనే యు జి డి నిర్మించి సిసి రోడ్లు వేయవలసిందిగా ఆదేశించారు.అలాగే రాజేష్ థియేటర్ వద్ద రోడ్డు వెడల్పు, జంక్షన్ అభివృద్ధి చేయడానికి వీలుగా ఎలక్ట్రికల్ లైన్స్,ట్రాన్స్ ఫార్మర్ షిఫ్ట్ చేయించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. మిలిపోయిన రోడ్డు ప్యాచ్ వర్క్ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లు అడ్డాల గట్టయ్య, వెంగళబాపు, తోట మమత, మెరుగు భూలక్ష్మీ, స్వప్నప్రియ నాయకులు విజయ్, కుమార్, అభిషేక్, భరత్, సాగి సంతోష్‌రావు, నగరపాలక సంస్థ టిపిఒ నవీన్, ఎఇలు అన్వేష్, మీర్ తదితరులు పాల్గొన్నారు.

### టీబీజీకేఎస్‌లోకి ఎఐటీయూసీ నేత చంద్రయ్య..

గోదావరిఖని, జనంసాక్షి:
స్థానిక టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి చంద్రయ్యకు కండువా కప్పి టీబీజీకేఎస్‌లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు మొత్తం బిఆర్ఎస్-టీబీజీకేఎస్‌దని ఇప్పుడున్న గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల



సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని తెలిపారు.కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో సంస్థ పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్, జావేద్‌భాషా,పొలాడి శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి,చిలకలపల్లి శ్రీనివాస్,కొండ్ర అంజయ్య, జనగాం మల్లేష్,పులిపాక శంకర్, పుప్పాల రవీందర్,దిడ్డి లక్ష్మణ్, సాయిచరణ్, అడ్డగట్ల గోపి,మహేందర్‌రెడ్డి, నూతిరాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్-నినో ఎఫెక్ట్‌తో వర్షాభావం

◆వరి సాగుపై పునరాలోచించాలి:రైతులకు మంత్రి తుమ్మల సూచన

◆ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యం

◆మైక్రో ఇరిగేషన్, విత్తనాలపై ప్రత్యేక కార్యాచరణ

సదాశివనగర్ జూలై25 (జనంసాక్షి):
రాష్ట్రంలో ఎల్-నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు వరి సాగుపై పునరాలోచించి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. రానున్న నెలల్లో కూడా ఎల్-నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నందున జిల్లాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించనున్నట్లు తెలిపారు.గురువారం సచివాలయంలో ఎక్స్‌పర్ట్ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి, ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని 23 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలను ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు.

**పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం**

బోరుబావుల కింద కూడా వరి సాగు చేయకుండా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటల సాగుపై రైతులకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద ఫార్మ్ పాండ్లు, చెక్‌డ్యామ్‌లు, చెరువుల పూడికతీత, వర్షపు నీటి నిల్వ నిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

**వ్యవసాయ రుణాలు పెంచాలని బ్యాంకులకు సూచన**

వ్యవసాయ అనుబంధ రంగాలు, డ్రిప్, స్ప్రింక్లర్ల వంటి మైక్రో ఇరిగేషన్ పద్ధతుల కోసం రైతులకు అందించే రుణాలను పెంచాలని బ్యాంకులు, నాబార్డ్‌ను మంత్రి కోరారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధం చేయడంతో పాటు అవసరమైతే రైతు వేదికలను విత్తన పంపిణీ కేంద్రాలుగా మార్చాలని అధికారులకు సూచించారు. నేషనల్ సీడ్ కార్పొరేషన్ ద్వారా విత్తనాలపై 50 శాతం సబ్సిడీ కల్పించే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని ఆదేశించారు.

**32 లక్షల ఎకరాల్లో సాగు తగ్గే అవకాశం**

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులను నష్టాల నుంచి కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వాతావరణం, జలాశయాల పరిస్థితులపై నిరంతర సమాచారం అందించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 24 శాతం లోటు వర్షపాతం నమోదైందని, సాధారణ పరిస్థితులతో పోలిస్తే దాదాపు 32 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు.

### విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న

# పేపర్ లీక్ లను పూర్తిగా అరికట్టాలి

## - ఏఐపీసీ జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్

పెద్దపల్లి,జూలై 25(జనంసాక్షి) :
విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పేపర్ లీక్‌లను పూర్తిగా అరికట్టాలని,పరీక్షా వ్యవస్థలో పూర్తి పారదర్శకత,జవాబుదారీతనం, నిష్పక్షపాతాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏఐపీసీ జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్ నాయకత్వంలో నీట్ పేపర్ లీక్ ఘటనను తీవ్రంగా నిరసిస్తూ,రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐపీసీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు అండగా నిలుస్తున్న ప్రజాస్వామ్య స్వరాలను అణచివేయకుండా,శాంతియుత నిరసన తెలిపే హక్కును గౌరవించాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తు అని,వారికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మహిళా నాయకురాలు భారతి దేవి,గ్రామ అధ్యక్షుడు కీర్తి హరీష్,సిరిసిల్ల శంకర్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాల్వెన రవి,బొడ్డిపల్లి అశోక్,ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నెరువట్ల రామస్వామి,గడ్డం సాయి,గుర్రాల రాజు,సదానందం,రాజు,పోగుల తిరుపతి తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,విద్యార్థులు,తదితరులు పాల్గొని తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు.





## ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలు: నీట్‌లో విజయం సాధించిన సత్యశోధక్ పూర్వ విద్యార్థినికి సత్కారం: ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య

**సిరికొండ జులై 25 (జనం సాక్షి):**
విద్యార్థులు నిరంతర శ్రమ, ఆత్మ విశ్వాసంతో సాధన చేస్తే ఎలాంటి అవంతరాలు ఎదురైనా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వైద్య ప్రవేశ పరీక్ష నీట్–2026లో విశిష్ట విజయాన్ని సాధించిన సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థిని బి.సౌందర్య, తండ్రి ప్రకాష్ లను ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ప్రత్యేక జ్ఞాపిక, శాలువ అందజేసి ఘనంగా సన్మానించిఅభినందించడమైనది. బి.సౌందర్య(కర్నాల్ తండా,హొన్నాజిపేట్ గ్రామం, ధర్పల్లి మండలం )ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాలలో గిరిజన విభాగం కేటగిరిలో 2762 ర్యాంక్ సాధించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని తన కృషి, క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనతో దేశవ్యాప్తంగా అత్యంత పోటీతో కూడిన నీట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకు సాధించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. నిరంతర శ్రమ, ఆత్మవిశ్వాసం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. సౌందర్య సాధించిన ఈ విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో వైద్య విద్యను అభ్యసించి సమాజానికి సేవలందించే ఉత్తమ వైద్యురాలిగా ఎదిగి దేశానికి, తల్లిదండ్రులకు మరియు స్వగ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని విద్యార్థినిని అభినందించి ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నవాల్గొట్ లో ఉచిత వైద్య శిబిరం

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

- ◆36 మంది రోగులకు పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ
- ◆ మలేరియా, డెంగ్యూ, బిపి, షుగర్ తనిఖీలు
- ◆ పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ: వైద్య సిబ్బంది

**సిరికొండ జులై 25( జనంసాక్షి):**
సిరికొండ మండల పరిధిలోని చిన్నవాల్గొట్ గ్రామంలో శనివారం ఉచిత జ్వర మరియు వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్థుల నుండి మంచి స్పందన లభించింది.
ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రత మరియు ఆరోగ్య సూత్రాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. వర్షాకాలం మరియు సీజనల్ మార్పుల దృష్ట్యా ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టి మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని సూచించారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని కోరారు.
శిబిరంలో భాగంగా అనుమానితులకు మలేరియా, డెంగ్యూ రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధులైన బిపి (రక్తపోటు), షుగర్ (మధుమేహం) తో బాధపడుతున్న బాధితులకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు చేసి, తగిన ఆహార అలవాట్లు మరియు రోజువారీ వ్యాయామం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మొత్తం 36 మంది రోగులు పాల్గొని వైద్య సేవలు పొందారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు నిర్మల, మండోదరి పాల్గొని శిబిర నిర్వహణను పర్యవేక్షించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎం.ఎల్.హెచ్.పి ఎ. సుసన్న, ఎం.పి.హెచ్.ఎ బి. విజయ, ఎన్.ఎమ్ స్వప్న, ఆశా కార్యకర్తలు రాజగంగు, సుజాత తదితరులు కీలక పాత్ర పోషించారు.




# సిరికొండ: సర్పల్లి తండా రోడ్డులో పోలీసుల విస్తృత తనిఖీలు

- ● రోడ్డు భద్రతపై వాహనదారులకు ప్రత్యేక అవగాహన
- ● డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే రూ. 10,000 జరిమానా, జైలు శిక్ష తప్పదు
- ● మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకపోవడంపై కఠిన చర్యలు



**సిరికొండ జులై 25(జనం సాక్షి):**
సిరికొండ మండల పరిధిలోని సర్పల్లి తండా నుండి నిజామాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై పోలీసులు శనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో వాహనదారులను ఆపి రోడ్డు భద్రతా నిబంధనలపై పోలీసులు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) అత్యంత ప్రమాదకరమని తీవ్రంగా హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి దొరికితే రూ. 10,000 జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడుతుందని స్పష్టం చేశారు. తాగి వాహనం నడిపి అమాయకుల ప్రాణాలు తీయవద్దని, మద్యం తాగి ప్రయాణించడం వల్ల మీ కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించారు.అలాగే ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రాణ రక్షణ కవచంలా పనిచేస్తుందని సూచించారు. మైనర్లు (వయస్సు నిండని పిల్లలు) వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి భవిష్యత్తును, ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మైనర్లు వాహనాలు నడుపుతూ దొరికితే వాహన యజమానులు మరియు తల్లిదండ్రులపై కూడా చట్టరిత్యా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పరిమితికి మించి వేగంతో ప్రయాణించవద్దని, వాహన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ పత్రం) ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ మరియు అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాలాజీ, కానిస్టేబుల్లు నరేష్, రాకేష్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విట్టలేశ్వర ఆలయాలను దర్శించుకున్న అర్బన్ ఎంఎల్ఏ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 25 జనంసాక్షి**
ఆషాడశుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి) పురస్కరించుకుని నగరంలోని నాందేవ్ వాడ, బ్రహ్మపురి లో గల విఠలేశ్వర ఆలయాలను శనివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహావిష్ణువు రూపం విట్టలేశ్వరుడు అన్నారు. ఏకాదశి నుంచి మహావిష్ణువు యోగ నిద్రలోకి ప్రవేశిస్తాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. హిందూ సాంప్రదాయంలో తొలి ఏకాదశికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఉపవాసం చేసి మహావిష్ణువును ఆరాధిస్తే పాపాలు తొలిగి, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు కలుగుతాయని విశ్వాసం అన్నారు. మహారాష్ట్ర లో విఠలేశ్వరుడు, రుక్మిణి దేవి ను అత్యధికంగా కొలుస్తారని, ఇందూరులోనూ మహారాష్ట్ర సాంప్రదాయం పాటిస్తారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు ఎర్రం సుధీర్, జగదీష్ కులకర్ణి, నాగోల్ల లక్ష్మీనారాయణ, మల్కాయి మహేందర్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు మొక్కల పంపిణీ

**ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక పండ్ల మొక్కను నాటాలి**
**సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్**

**సదాశివనగర్, జూలై 25 (జనంసాక్షి):**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఇంట్లో కనీసం ఒక పండ్ల మొక్కను నాటి సంరక్షించాలని సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండా సర్పంచ్ సంధ్య–విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా తండా ప్రజలకు పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తండాలో ఇంటింటికి తిరిగి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మొక్కలను నాటడమే కాకుండా అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకంలో ప్రజల భాగస్వామ్యం పెరిగితేనే వన మహోత్సవం లక్ష్యాలు సాకారమవుతాయని అన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీజ, వార్డు సభ్యులు అశోక్, లక్ష్మణ్, లక్ష్మి, లలిత, పన్ని, నాజీ, దేవిసింగ్, గంగారాం నాయక్, సర్దార్ నాయక్, చంద్రు, శంకర్, బావుసింగ్, దూమ, మోతీరాం, శ్రీచంద్, బాలాజీ, లాల్ సింగ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**సిరికొండ, జూలై 25 (జనం సాక్షి):**
హుస్సేన్‌నగర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన తినేటి జీవన్ రెడ్డి తన సతీసమేతంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపెల్లి భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడిగా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యేకు జీవన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని సూచించారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



**మల్యాల జూలై 25 (జనం సాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దర్శించుకున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా కొండగట్టు హరిత హోటల్‌కు చేరుకున్న చైర్మన్‌కు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్.లత పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆలయానికి చేరుకున్న చైర్మన్‌కు ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో, వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

**ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ**

కొండగట్టు శ్రీ ఆంజ నేయస్వామిని దర్శించు కోవడం తన అదృష్టం గా భావిస్తు న్నానన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో జీవిం చాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా



పండాలని కోరుతూ స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత, డీఎస్పీ రాములు,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు, ప్రవీణ్, నీలాదేవి, రాంబాబు, శంకర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కిషోర్,డిపిఆర్ఓ. వి.శ్రీధర్, సిఐ మాదాసు రాజ్ కుమార్, తాశీల్దార్ శ్రీనివాస్,ఈఓ అంజనా రెడ్డి,ఆర్ ఐ తిరుపతి స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ అధికారులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాలలో ఘనంగా కార్గిల్ విజయదినోత్సవ వేడుకలు

## పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద రావు



**కరీంనగర్ అర్బన్, జులై 25 (జనంసాక్షి) :**
స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో కార్గిల్ విజయ దినోత్సవ సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా కల్నల్ ఎ.కె. జయంత, సుబేదార్ మేజర్ జాంగ్‌బజ్ ఖాన్, సుబేదార్ విజయ్ కుమార్, హవల్దార్ ప్రతాప్ హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చక్కటి దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు ఆలపించి కార్గిల్ యుద్ధ అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం కల్నల్ ఎ.కె. జయంత తో పాటు, సుబేదార్ మేజర్ జాంగ్‌బజ్ ఖాన్, సుబేదార్ విజయ్ కుమార్, హవల్దార్ ప్రతాప్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కల్నల్ ఎ.కె. జయంత మాట్లాడుతూ... కార్గిల్ యుద్ధ వీరుల త్యాగాలను విద్యార్థులకు వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం దేశసేవేనని పేర్కొన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం ప్రతి విద్యార్థిలో పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ, విద్యార్థులందరూ సరియైన క్రమశిక్షణను అలవర్చుకుని మంచిగా చదువుకుని దేశప్రజలకు సేవ చేయాలని, అది సైనికులు దేశానికి చేసే సేవతో సమానం అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## టీఎన్జి ఓ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన శాతవాహన బోధనేతర సంఘం సభ్యులు

**కరీంనగర్ బ్యూరో, జులై 25 (జనంసాక్షి) :**
నూతనంగా ఎన్నికైన శాతవాహన యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ (రెగ్యులర్) అసోసియేషన్ సభ్యులు శనివారం రోజు కరీంనగర్ టిఎన్జి ఓ భవన్ లో రాష్ట్ర టిఎన్జి ఓ అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ను కరీంనగర్ జిల్లా టిఎన్జ, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిఎన్జి ఓ అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ... అందరం కలిసి ఏకతాటిగా సమస్యల పై పోరాటం చేసి మన న్యాయభద్ధమైన హక్కులను సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ (రెగ్యులర్) అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వై.కిషోర్, అధ్యక్షుడు ఆర్. భీమయ్య, జనరల్ సెక్రటరీ టీ.రాజేశ్వరి, వైస్ ప్రేసిసెంట్ సి హెచ్. నర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. రమేష్ , జాయింట్ సెక్రటరీ ఆర్.సాయి, పబ్లిక్ సెక్రటరీ కే. శ్రీకాంత్ , ట్రేజరర్ ఎస్.సంతోష్ కుమార్, ఎక్సక్యూటివ్ మెంబెర్స్ ఎ.యోజన, ఎండి.ఖాజానూరుద్దీన్, ఎండి.ఫసియుద్దిన్, జి.లచయ్య లు పాల్గొన్నారు.

# కరీంనగర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేశాం

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

### వెలమ సంక్షేమ మండలి సన్మాన సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు



**కరీంనగర్ టౌన్, జూలై 25, ( జనం సాక్షి)**
గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రూ. 1,650 కోట్ల వ్యయంతో కరీంనగర్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. శనివారం సప్తగిరి కాలనీలో వెలమ సంక్షేమ మండలి నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మొదటగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన గంగుల కమలాకర్, సంఘ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వెలమ సంఘం ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సన్మానించారు. నగర అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, రాబోయే ఎన్నికల్లో ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని సంఘం నాయకులు ప్రకటించారు. అనంతరం సంఘ భవన నిర్మాణం కోసం స్థలం, నిధులు కేటాయించాలని వెలమ సంక్షేమ మండలి ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన గంగుల కమలాకర్, స్థల కేటాయింపుతో పాటు భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన గంగుల, బీఆర్ఎస్ హయాంలో కరీంనగర్‌కు ప్రతిరోజూ తాగునీటి సరఫరా అందించడంతో పాటు 24 గంటల నీటి సరఫరా లక్ష్యంగా పనులు చేపట్టామని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన పలు అభివృద్ధి పనులను నిలిపివేసిందని ఆరోపించారు. లాగే పద్మనగర్‌లో టీటీడీ సహకారంతో రూ. 25 కోట్లతో ప్రతిపాదించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం చేసిన భూ కేటాయింపులను, ఎన్టీఆర్ చౌరస్తాలో ప్రతిపాదించిన ఇస్కాన్ ఆలయ నిర్మాణాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని గంగుల కమలాకర్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ, మాజీ కార్పొరేటర్ వాల రమణరావు, సుంకిశాల సంపత్‌రావు, జువ్వాడి రాజేశ్వర్‌రావు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, వెలమ సంక్షేమ మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీ పీ ఎస్ ని రద్దుచేసి పాత పెన్షన్ ని పునరుద్ధరించాలి

## - ఉద్యోగుల పెండింగ్ సమస్యలు సత్వరమే పరిష్కారించాలి - బొంకూరి శంకర్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు



**పెద్దపల్లి,జూలై 25(జనంసాక్షి) :**
తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్జీవోస్ ) పెద్దపల్లి జిల్లా (2026--29) తొలి కార్యవర్గ సమావేశం శనివారం ఐఎంఏ హాల్, ఐడీఓసీ సమీపంలో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ అధ్యక్షతన లో సమావేశంలో నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ బొంకూరి శంకర్ మాట్లాడుతూ, సంచలనాత్మక నిర్ణయాలతో ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి చెల్లింపులు లేకుండానే కోటి రూపాయలు ఆ పైన ప్రమాద భీమా సౌకర్యం కల్పించడమే కాకుండా,ఉద్యోగులకు ఈ ఎచ్ ఎస్ స్కీం ని ప్రవేశ పెట్టి ఎన్నో ఉద్యోగ కుటుంబాలకు భరోసా ఇస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీ పి ఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం ద్వారా, మానసికంగా, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సీ పి ఎస్ ఉద్యోగులకు మేలు చేకూర్చాలని, అలాగే ఆంక్షలులేని ఈ ఎచ్ ఎస్ విధానాన్ని రూపొందించి ఉద్యోగులకు సులువైన వైద్య సేవలు అందించాలని, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, డీఏ, పెండింగ్ బిల్లులను విడుదల చేస్తూ, మిగతా ఉద్యోగ సమస్యలను కూడా పరిష్కరించాలని తద్వారా ఉద్యోగ సంఘాల పక్షాన నిలిచి అక్కున చేర్చుకోవాలని టీఎన్జీఓ సంఘం,పెద్దపల్లి పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సంఘాన్ని మరింత చైతన్యవంతంగా తీర్చిదిద్దుతూ ప్రతి ఉద్యోగి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యవర్గ సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి సంఘ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అనిత రెడ్డి , కోశాధికారి కొమురయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, స్వప్న కుమారి, సంయుక్త కార్యదర్శులు ప్రవీణ్, శ్రీధర్, రమేష్, సౌమ్య , ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి, పబ్లిసిటీ సెక్రటరీ నిశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు శిల్పారెడ్డి , స్వప్న, శివధర్మతేజ, ముస్తఫా, నామినేటెడ్ సభ్యులు రాజారత్నం,సంపత్, శ్రీనివాస్,పెద్దపల్లి అర్బన్ యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి,పెద్దపల్లి రూరల్ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు అమరేందర్ రెడ్డి,ప్రేమ్ సాగర్,రామగుండం యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు జగన్,సరిత, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు భాగ్యమ్మ,రాజిరెడ్డి,మంథని యూనిట్ అధ్యక్షుడు శంకర్ లు పాల్గొన్నారు.



# మేలకుంట శిఖంలో అక్రమ కట్టడాలు వెంటనే తొలగించాలి

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్

## ఎన్‌వోసీ లేకుండా నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారు: బండారి శేఖర్

కరీంనగర్ టౌన్, జూలై 25, ( జనం సాక్షి)

కరీంనగర్ నగరంలోని సీతారాంపూర్ శివారులో ఉన్న మేలకుంట శిఖం ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. శనివారం టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి మేలకుంట శిఖం ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ, సర్వే నంబర్లు 71, 72లో ఉన్న సుమారు 13 ఎకరాల 26 గుంటల ప్రభుత్వ భూమి అక్రమ కబ్జాలకు గురైందని ఆరోపించారు. ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌వోసీ లేకుండానే అపార్ట్‌మెంట్లు, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాళ్ల నిర్మాణాలకు నగరపాలక సంస్థ అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.గతంలో ప్రభుత్వ సర్వేలో ఈ ప్రాంతంలో అనేక అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు తేలినా ఇప్పటి వరకు వాటిపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. చెరువులు, నాలాల ఆక్రమణల వల్ల స్వల్ప వర్షాలకే సూర్యనగర్ కాలనీ జలమయమవుతోందని, కరీంనగర్?జగిత్యాల ప్రధాన రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. మేలకుంట చెరువు, ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఉన్నతాధికారులను కోరారు.

# జానపద అకాడమీ ఏర్పాటు చేయాలి

## వలస సుభాష్ చంద్రబోస్

### వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్

**కరీంనగర్ టౌన్, జూలై 25, ( జనం సాక్షి)**

రాష్ట్రంలో వెంటనే జానపద అకాడమీ ఏర్పాటు చేసి, వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని తెలంగాణ సకల కళల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కరీంనగర్‌లో నిర్వహించిన తెలంగాణ జానపద సకల కళల జేఏసీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కళాకారుల పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయడం శుభపరిణామమని పేర్కొన్న ఆయన, తెలంగాణ సంస్కృతికి జానపద కళలు మూలస్తంభమని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక సాంస్కృతిక విధానం రూపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంత కళాకారులకు మరింత ప్రోత్సాహం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రతి కళాకారుడు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చిన ఆయన, జానపద అకాడమీ ఏర్పాటుకు మేధావులు, సీనియర్ కళాకారులతో త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో కళాకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో గుండేటి రమేష్, ఓలం లక్ష్మారెడ్డి, ఎం. అభి తదితర కళాకారులు పాల్గొన్నారు.



## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థుల ఘన విజయం: ఖుతుబోద్దీన్ పాషా

**మెట్‌పల్లి, జులై 25(జనం సాక్షి )**



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం దేశంలోని విద్యావేత్తలు, విద్యార్థి లోకం సాధించిన ఘన విజయమని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని ఆరోపించారు.దేశంలో వరుసగా జరుగుతున్న పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు,అవకతవకలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ, వివిధ విద్యార్థి సంఘాలు చేపట్టిన పోరాటాల ఫలితంగానే కేంద్ర మంత్రి తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనైనా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా, పారదర్శకమైన రీతిలో పోటీ పరీక్షలను నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# సర్ లో మీఓటును నమోదు చేసుకోకపోతే ఓటు పోయినట్టే

**ముస్తాబాద్ జులై 25(జనంసాక్షి )**



ఎన్నికల ఆదేశాల మేరకుసర్ ప్రక్రియలో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లందరు తమ ఓటు హక్కును ఓటరు జాబితాలో నమోదు చేసుకొకపోతే మీఓటు హక్కు కోల్పోయినట్టేనని ముస్తాబాద్ మండల తహశీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఫారూఖ్ అన్నారు.ఎన్నికల నిబంధనల ప్రకారం వచ్చే నెల 3 వరకు చివరి తేదీగా ప్రకటించారు.3 వ తేదీలోపు ఓటుహక్కును సర్ జాబితాలో నమోదు చేసుకొనట్లయితే ఇక మీ ఓటు కొల్పోయినట్టేనని మండల తహశీల్దార్ తెలిపారు.ఇప్పటివరకు మండలములోని ఆయా గ్రామాల్లో సర్ లో 80 శాతం మంది తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారని తెలిపారు.

## కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం

## - పలు గ్రామాల ప్రజల సంతోషం

## .సంవత్సరాల కల నెరవేరిందంటున్న ప్రజలు...

**ముత్తారం,జూలై 25 (జనంసాక్షి):**




గోదావరిఖని నుండి పారుపల్లి మీదుగా జమ్మికుంటకు కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసు శనివారం ప్రారంభమైంది. గోదావరిఖని డిపో నుండి బయలుదేరే ఈ బస్సు ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామం మీదుగా జమ్మికుంటకు చేరుకుంటుంది.బస్సు ప్రయాణలు జరిగే సమయాలు ఉదయం 8 గంటలకు,సాయంత్రం 5 గంటలకు రాకపోకలు సాగుతాయని.కొన్ని సంవత్సరాలుగా ప్రత్యక్ష బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బంది పడుతున్న పారుపల్లి,ముత్తారం గ్రామాల ప్రజలకు ఈ సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు.విద్యార్థులు, ఉద్యోగులు,రోగులు ప్రయాణానికి ఇది ఎంతో సులభంగా ఉంటుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇన్ని రోజులు ఆటోలు,ప్రైవేట్ వాహనాల కోసం ఎదురు చూసేవాళ్లం.ఇప్పుడు ప్రభుత్వ బస్సు రావడం చాలా సంతోషంగా ఉంది" అని పారుపల్లి స్థానిక సర్పంచ్ చొప్పరి సంపత్ అన్నారు.ఈ బస్సు సర్వీసు కోసం స్థానిక నాయకులు,ప్రజలతో కలసి ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని. మంత్రి కృషి ఫలితంగానే ప్రజలకు ఈ ఆర్టిసి బస్సు సేవలు ప్రారంభమైందని సర్పంచ్ తెలిపారు.బస్సు ప్రారంభోత్సవ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కు ఆర్టీసీ అధికారులకు సిబ్బందికి గ్రామస్తులతో కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణాకర్,సాయి కిరణ్,కౌశిక్, ప్రవీణ్,శ్యామ్, శిశాంత్,నవీన్, కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ఊట్ పల్లిలో సేవాలాల్ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు

**బోధన్, జూలై 25 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలోని శ్రీ జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయంలో ఎంతో ముస్తాబుగా అలంకరించిన ఆలయ కమిటీ నేడు జగదాంబ సేవాలాల్ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు బాగా పండాలని ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞంను నిర్వహించారు. అలాగే ఆలయంలో ధ్వజస్తంభాలను సైతం ఉదయ్ మహారాజ్ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధి వినోద్, గ్రామస్తులు వసంత్, బలరాం, జట్పట్ బాబు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాకతీయ ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు

కరీంనగర్ టౌన్, జూలై 25, ( జనం సాక్షి)

కరీంనగర్‌లోని లక్ష్మీనగర్‌లో ఉన్న కాకతీయ ఒలింపియాడ్ స్కూల్‌లో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు తీసుకొచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించగా, విద్యార్థులు పోతురాజు వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ కామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బోనాలు తెలంగాణ ఆడబిడ్డల పండుగ అని, మన సంస్కృతిని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ అజయ్ రెడ్డి, ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాల్గొండ రామలింగేశ్వర ఆలయ చైర్మన్‌గా చిలివేరి లక్ష్మీ రమేష్.. వైస్ చైర్మన్‌గా శీలం రవి..

**మల్లాపూర్ జులై25 (జనంసాక్షి)**

త్రేతాయుగ చరిత్ర కలిగిన స్వయంభూ క్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వాల్గొండ శ్రీ రామలింగేశ్వర దేవాలయ నూతన ధర్మకర్తల మండలి చైర్మన్‌గా చిలివేరి లక్ష్మి రమేష్, వైస్ చైర్మన్‌గా శీలం రవి నియమితులయ్యారు. గుట్టపై వెలసి, ప్రతి ఏటా శివరాత్రి, శ్రావణ మాస ఉత్సవాల్లో వేలాదిమంది భక్తుల పూజలందుకునే ఈ ప్రాచీన ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కట్టుబడి ఉంటుందని చైర్మన్ లక్ష్మి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నూతన కమిటీ సభ్యులు డంగురాల సంతోష్, ఇస్తారివాడ రజిత, సాల్వాపూర్ రఘు, నేరెళ్ల లక్ష్మి, ఏటకంటి నరసయ్య, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్‌లో ప్రారంభమైన ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ సేవా కేంద్రం



**ముస్తాబాద్ జులై 25 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రజలకు ఆధునిక డిజిటల్ బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో పట్టణంలో అమెజాన్ సీఎస్‌సీ ఆన్‌లైన్ సర్వీసెస్ వద్ద ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ సేవా కేంద్రం ప్రారంభించారు. ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ సేవా నిర్వాహకులు మహేష్, సతీష్, ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకులకు వెళ్లాల్సిన శ్రమ లేకుండా, వారి స్వగ్రామంలోనే నాణ్యమైన బ్యాంకింగ్ సేవలను అందించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. లభించే ప్రధాన సేవలు బ్యాంకు ఖాతాలు. కొత్త ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాల ప్రారంభం.నగదు లావాదేవీలు. నగదు జమ చేయడం మరియు సులభంగా ఉపసంహరించుకోవడం.

డిజిటల్ సేవలు ఆధార్ ఆధారిత బ్యాంకింగ్ సేవలు , నగదు బదిలీ.ఖాతా వివరాలు బ్యాలెన్స్ పరిశీ,,లన మినీ స్టేట్‌మెంట్ సేవలు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధికరువు పనుల వేతనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిధులు, గ్యాస్, సబ్సిడీ, పింఛన్లు , ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో జమయ్యే నగదును ఆధార్ ఆధారిత సేవల ద్వారా ఇక్కడే సులభంగా విత్‌డ్రా చేసుకోవచ్చని నిర్వాహకులు వివరించారు.ప్రకటన ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకొని, మీ సమయాన్ని మరియు ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. గ్రామీణ ప్రజలు ఈ డిజిటల్ బ్యాంకింగ్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని వారు సూచించారు. సంప్రదించ వలసినవివరాలు చిరునామా అమెజాన్ సీఎస్‌సీ ఆన్‌లైన్ సర్వీసెస్, స్టేట్ బ్యాంక్ ఎదురుగా, ముస్తాబాద్.
ఫోన్ నంబర్: 8096444958
కట్కూరి పరమేష్, ప్రచార ప్రతినిధి పి ఆర్ ఓ ఏదైనా సమస్య ఉంటే కలవచ్చని అన్నారుఅమెజాన్ సీఎస్‌సీ ఆన్‌లైన్ సర్వీసెస్, 24 గంటలు అందుబాటులో పనిచేస్తుందని అన్నారు.



## ఈ నెల 27, 28, 29 ప్రత్యేక న్యూరో క్యాంప్

**హుజురాబాద్, జులై 25 (జనం సాక్షి )**
అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లోఈ నెల 27, 28, 29 ప్రత్యేక న్యూరో క్యాంప్ ను న్యూరో సర్జన్ డా. అభిలాష్ గజ్జల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నరాల, మెదడు, వెన్నుపూస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు సేవలనీదించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్, కొత్తపేట, వరంగల్ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో ప్రత్యేక న్యూరో క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. న్యూరో సర్జన్ డా. అభిలాష్ గజ్జల రోగులను ప్రత్యక్షంగా పరీక్షించి, వ్యాధి తీవ్రతను అంచనా వేసి అవసరమైన చికిత్సపై సమగ్ర సలహాలు అందించనున్నారు. నిరంతర తలనొప్పి, మెదడు సంబంధిత సమస్యలు, పక్షవాతం, చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, మెడ నొప్పి, వెన్నునొప్పి, డిస్క్ సమస్యలు, నరాల బలహీనత, వెన్నుపూస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ ప్రత్యేక క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ : 94598 75555 సంప్రదించవచ్చని తెలిపారు.

# సకల క్రీడలకు మూలం యోగా

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

### కరీంనగర్‌లో ఘనంగా రాష్ట్రస్థాయి యోగా పోటీలు

**కరీంనగర్ కల్చరల్, జూలై 25 ( జనంసాక్షి)**
ప్రస్తుతం ఉన్న ప్రతి క్రీడకు యోగానే మూలాధారమని, ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారతదేశానిదేనని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. విన్యాస యోగ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆహ్వానిత యోగా పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.చిన్ననాటి నుంచే యోగా అభ్యసిస్తే శారీరక, మానసిక దృఢత్వంతో పాటు ఏ క్రీడలోనైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. నిత్య యోగ సాధనతో అనారోగ్యాలు దూరమవుతాయని, నగరవాసుల్లో యోగాపై మరింత అవగాహన కల్పించేందుకు భవిష్యత్తులో ఆర్ట్స్ కళాశాల మైదానంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని, రాష్ట్రంలో యోగా అభివృద్ధిలో కరీంనగర్ అగ్రస్థానంలో ఉందని అన్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని యోగ విన్యాసాలతో ఆకట్టుకున్నారు. విజేతలకు అతిథులు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో చల్లా హరిశంకర్, కన్న కృష్ణ, నాగిరెడ్డి సిద్ధారెడ్డి, రామకృష్ణ, సీహెచ్ ప్రశాంత్, ఆనంద్ కిషోర్, గుగ్గిళ్ల జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.






## వారం రోజుల్లో భగత్‌నగర్ దొంగలను పట్టుకోవాలి.. లేదంటే సీపీ కార్యాలయం ఎదుట ధర్నా

### గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్, జూలై 25, ( జనం సాక్షి)**
భగత్‌నగర్‌లో జరిగిన భారీ దోపిడీ కేసులో నిందితులను వారం రోజుల్లోగా అరెస్ట్ చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు. శనివారం దోపిడీకి గురైన మున్నాభాయ్ కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, బాధితుల నుంచి వివరాలు తెలుసుకుని పోలీసుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.జూన్‌లో కారు చోరీ జరిగినప్పుడు ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని, అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే తర్వాత జరిగిన భారీ దోపిడీని అడ్డుకునేవారని బాధితులు తనకు తెలిపారని గంగుల అన్నారు. సీసీటీవీ ఆధారాలు, అనుమానితుల వివరాలు ఇచ్చినా నిందితులను పట్టుకోలేకపోవడం పోలీసుల వైఫల్యమేనని విమర్శించారు.కరీంనగర్‌లో శాంతిభద్రతలు క్షీణించాయని, దొంగలకు నగరం అడ్డాగా మారిందని ఆరోపించిన ఆయన, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలపై చూపుతున్న శ్రద్ధను ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణపై కూడా చూపాలని సూచించారు. బాధిత కుటుంబానికి తక్షణ పోలీసు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ, కేసు పురోగతిపై టౌన్ ఏసీపీతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, శ్రీనివాస్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బోరుబావుల కింద వరి సాగు వద్దు

## వ్యవసాయ అధికారి అనూష



**ముస్తాబాద్ జులై 25 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని 22 గ్రామాలలో భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోతున్న నేపథ్యంలో బోరుబావుల కింద వరి సాగు చేయవద్దని మండల వ్యవసాయ అధికారి అనూష . నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ, సెప్టెంబర్ నుంచి వర్షాభావం తీవ్రత పెరిగి ఎల్-నినో ప్రభావం యాసంగి వరకు కొనసాగొచ్చని హెచ్చరించారు. వర్షపాతం నమోదైందని, నీరు తాగునీటికే సరిపోతుందని తెలిపారు. వరి, పత్తికి బదులుగా పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటలను ప్రోత్సహించాలని సూచించారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో పాల్గొన్న అల్లిపూర్ విద్యార్థులు

**జనం సాక్షి రాయికల్ :**
శనివారం రోజున కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ యోగ పోటీల్లో అల్లీ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 6 గురు విద్యార్థులు, బాలుర విభాగంలో 7 వ తరగతి చదువుతున్న ఆర్. రాహుల్,నీ. జస్వంత్, ఎ. మణిదీపక్,ని. సిద్ధూ, బి. నిశాంత్, బాలికల విభాగంలో ఎన్. వేదాశ్రీ పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, ఫిజికల్ డైరెక్టర్ క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర స్థాయి లో పాల్గొన్న విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.




## బీఆర్ఎస్ ఆరోపణలు అవాస్తవం.. చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### మండల కాంగ్రెస్



**బోయిన్ పల్లి జులై 25 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మబోయిన సువీన్ యాదవ్ ఆరోపించారు. చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నా యని, ప్రజల్లో వస్తున్న ఆదరణను తట్టుకోలేక మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్ని స్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు చౌకబారు ప్రచారాలు, దిగజారుడు రాజకీయాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు.

# వర్షాభావ పరిస్థితుల్లో ఫార్మ్ పాండ్లు నిర్మించుకోవాలి

## ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా తవ్వించుకునే అవకాశం:ఎంపీడీఓ సంతోష్ కుమార్



**సదాశివనగర్, జూలై 25 (జనంసాక్షి):** ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫార్మ్ పాండ్లు (ఫార్మ్ పాండ్స్ ) నిర్మించుకోవాలని సదాశివనగర్ ఎంపీడీఓ సంతోష్ కుమార్ సూచించారు. శనివారం సదాశివనగర్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని సీసీలు, వీఓఏలు, వీఓ ఓబీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఫార్మ్ పాండ్ల నిర్మాణం ద్వారా భూమిలో తేమ నిల్వ ఉండి ఆరుతడి పంటలు, కూరగాయల సాగు, పశుగ్రాసం పెంపకం చేపట్టడంతో పాటు చేపల పెంపకం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం (వీబీజీ రామ్ జి ) ద్వారా ఫార్మ్ పాండ్లను పూర్తిగా ఉచితంగా తవ్వించుకునే అవకాశం ఉందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలను వీబీజీ రామ్ జి సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఓ శ్రీనివాస్, ఎంఎస్ పాలకవర్గ సభ్యులు, సీసీలు, వీఓ అధ్యక్షులు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 25: జనం సాక్షి**
నిజామాబాద్ జిల్లా పర్యటనకు హాజరైన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ తంగిరాల మాధవీదేవి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ గడి ప్రవీణ్ కుమార్ లకు ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. హైకోర్టు న్యాయమూర్తులు ముందుగా స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకుని, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా జడ్జి జీవీఎన్. భరత లక్ష్మి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ల ప్రతినిధులు హైకోర్టు జడ్జీలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, సీ.పీ, అదనపు కలెక్టర్ తదితరులతో హైకోర్టు న్యాయమూర్తులు అతిథి గృహంలో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల గెలుపు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25: జనం సాక్షి**
కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ స్పందించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల గెలుపు అని ప్రజాస్వామ్య గెలుపుకు ఇది ఒక నిదర్శనం, ఇన్ని రోజులు బిజెపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించి సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసిందని, కానీ విద్యార్థులు నిరంతరం శ్రమిస్తూ తమ హక్కులను కాపాడుకోవాలని చేసిన కృషిలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు రాహుల్ గాంధీ గారు మద్దతు తెలుపడం ఇతర నాయకులు మద్దతు ఇవ్వడం ద్వారా బిజెపి ప్రభుత్వం దిగి రావాల్సి వచ్చిందని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మధ్యకు వచ్చి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు. గతంలో నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను ఇబ్బంది పెట్టాలని చూసారని, అదేవిధంగా నీట్ పేపర్ లీక్ ద్వారా నైపుణ్యమున్న విద్యార్థులను కాకుండా నైపుణ్యతలేని విద్యార్థులను అందలాం ఎక్కించే ప్రయత్నం బిజెపి చేసిందని ఆయన అన్నారు. బిజెపి కేంద్ర క్యాబినెట్లో అసమర్థమంత్రులు ఉన్నారని ఒకసారి సమీక్షించుకొని సరైన నాయకులను మంత్రులుగా నియమించి పాలనను ముందుకు నడపాలని బొబ్బిలి రామకృష్ణ హితవు పలికారు. నరేంద్ర మోడీ పత్రిక ముందుకు ప్రజల ముందుకు వచ్చి ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని విద్యార్థులకు జరిగిన అన్యాయంపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని బొబ్బిలి రామకృష్ణ డిమాండ్ చేశారు.

## భీంగల్ పట్టణంలో నూతన న్యాయస్థానం ప్రారంభం



**భీంగల్ రూరల్,జులై 25(జనం సాక్షి)**
భీంగల్ పట్టణంలో ఆదివారం నూతన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం ప్రారంభం కానుంది. ఈ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి నిర్వహణలో ఉంటుందని అలాగే భీంగల్ మండలంతో పాటు,సిరికొండ, కమ్మర్ పల్లి,మోర్తాడ్,ఎర్గట్ల ప్రాంత ప్రజలకు ఈ కోర్టు ద్వారా కేసులు పరిష్కారం అవుతాయాని,కోర్టు కేసుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లే బాధ తప్పుతుందని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



# జనంసాక్షి కథనానికి స్పందన

## సంతలో వ్యర్థాల (చెత్త) తొలగింపు..

**పెద్ద కొడప్గల్ జూలై 25 (జనంసాక్షి):** బాలికల గురుకుల పాఠశాల సమీపంలో సోమవారం నిర్వహించిన సంత వ్యర్థాలను తొలగించకపోవడంతో శుక్రవారం “సంత ప్రదేశంలో ఎక్కడి చెత్త అక్కడే.. అంగడి నాటి వ్యర్థాలను తొలగించరా..?” అనే శీర్షికతో జనంసాక్షి పత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ పారిశుద్ధ్య సిబ్బందితో శనివారం వ్యర్థాలను తొలగింపచేయించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించిన జనంసాక్షి పత్రికకు స్థానికులు అభినందించారు.


సంత ప్రదేశంలో ఎక్కడ చెత్త అక్కడే..
అంగడి నాటి వ్యర్థాలను తొలగించరా..?
జనంసాక్షి

## తొలి ఏకాదశి పర్వదినాన లింబాద్రి గుట్టకు పోటేత్తిన భక్త జనసందోహం

**భీంగల్ రూరల్,జులై 25(జనం సాక్షి)**
భీంగల్ ప్రజల ఇలవేల్పు శ్రీ నింబాచల లక్ష్మి నరసింహ స్వామి పుణ్య క్షేత్రం లింబాద్రి గుట్టకు తొలి వైకుంఠ ఏకాదశి రోజున భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. తొలి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే ఎంతో పుణ్యం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ పుణ్య దినాన భక్తులు ఉదయం తెల్లవారుజాము నుండే పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లను ఏర్పాటు చేసి త్రాగు నీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నంబి పార్థసారథి మాట్లాడుతూ ఈ రోజు శనివారం అనగా జులై 25 నుండి ఆగష్టు 22 వరకు ఆలయంలో చాతుర్మస వ్రతాలు ప్రారంభం అవుతాయని,ఈ చాతుర్మస వ్రత కాలంలో స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులు తీసుకువచ్చే నైవేద్యం పప్పు,బెల్లం కడె చక్కెర మాత్రమే ఉండాలని, కొబ్బరి కాయలు,పళ్ళుకూరగాయలు తీసుకురావొద్దని భక్తులకు సూచించారు.



# మున్సిపాలిటీని పార్టీ కార్యాలయంగా మార్చే ప్రయత్నాలు మానుకోవాలి

## బీజేపీ తీరుపై కలెక్టర్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్ వినతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిజూలై 25 (జనం సాక్షి)** కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలను బీజేపీ కౌన్సిలర్లు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటూ పట్టణ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, సహచర కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్, ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ గిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజల అభివృద్ధి కోసం పాలకపక్షం తీసుకొస్తున్న ప్రతిపాదనలను బీజేపీ సభ్యులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రతి కౌన్సిల్ సమావేశాన్ని గొడవలు, రభసలతో నిలిపివేసి, అనంతరం ప్రజలను తప్పుదారి పట్టించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు అవసరమైన పార్కులు, డ్రైనేజీలు, రోడ్లు వంటి అభివృద్ధి పనులను సైతం అడ్డుకుంటూ, తమకు నచ్చిన పనులకే ఆమోదం తెలపాలని ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులపై కూడా తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చి, తమకు అనుకూలంగా వ్యవహరించాలని ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, కేంద్ర ప్రభుత్వం నుంచి కామారెడ్డి అభివృద్ధికి గణనీయమైన నిధులు తీసుకురాలేదని విమర్శించారు. మున్సిపల్ అధికారులపై అవినీతి ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకపక్షాన్ని అడ్డుకుని పట్టణ అభివృద్ధిని నిలిపివేయాలని చేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించిన వారు, నిబంధనల మేరకు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలను సజావుగా నిర్వహించి అభివృద్ధి పనులు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రజా క్షేత్రంలోనే బీజేపీ వైఖరిని ఎండగడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు షేరు, అంజాద్, వాజీద్, సుల్తానా, లలిత, కళ్లే సావిత్రి, తహసున్నీసా, అఫ్రీన్ సుల్తానా, మహేష్, బబ్లు, జావీద్, గంగాధర్, అఖిల తదితరులు పాల్గొన్నారు.